## క్లుప్తంగా

### రోడ్డు భద్రతపై అవగాహన


చైతన్యరథాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ గౌతమ్

**మధిరరూరల్:** రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలని కలెక్టర్ వీ.పీ.గౌతమ్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా సోమవారం మధిరలో ఆయన చైతన్య రథాన్ని జెడా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత జాగ్రత్తలపై కళాజాతా బృందాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎంపీఐ బి.శంకర్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### క్యాలెండర్లు ఆవిష్కరణ


క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న సునీల్‌రెడ్డి, తహసీల్దార్ ఉషాశారద, తదితరులు

**ఎర్రుపాలెం:** తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం క్యాలెండర్లు, డైరీలను సోమవారం జిల్లా కమిటీ అధ్యక్షుడు, స్పోర్ట్స్ అథారిటీ అధికారి సునీల్‌రెడ్డి, తహసీల్దార్ ఉషాశారదలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సునీల్‌రెడ్డి మాట్లాడుతూ.. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ ఉద్యోగుల సంఘం చేస్తున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ అభిరామ్, జూనియర్ అసిస్టెంట్లు బాజీబాబా, జానీ, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### జేవీఆర్ కళాశాలలో బ్యూటీషియన్ సర్టిఫికెట్ కోర్సు


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ స్వప్నకుమారి

**సత్తుపల్లిటౌన్:** సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యాన బ్యూటీషియన్ కోర్సును ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మణుగూరు గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారి మాట్లాడుతూ.. బాలికలకు ఇలాంటి కోర్సులు స్వయం ఉపాధికి దోహదం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిత విభాగం అధ్యక్షురాలు సుభాషిణి, ఐక్యూ కోఆర్డినేటర్ రామచంద్రరావు, ఎం.రాంబాబు, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, ప్రభావతి, వీరారెడ్డి, బంగారి, చెన్నారావు, సారంగపాణి పాల్గొన్నారు.

### ఏఎస్సై కుటుంబానికి అండగా ఉంటాం


నివాళి అర్పిస్తున్న సీఐ వసంత్ కుమార్

**మధిర:** మధిర రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందిన వెంకన్న కుటుంబాన్ని ఆదుకుంటామని మధిర సీఐ జాటోత్ వసంత్ కుమార్ తెలిపారు. ఖమ్మం పట్టణం ఇందిరానగర్ లోని వెంకన్న మృతదేహాన్ని ఆదివారం రాత్రి మధిర సీఐ సందర్శించి నివాళి అర్పించారు. దహన సంస్కారాల కోసం కుటుంబ సభ్యులకు రూ.20వేలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న కుటుంబానికి రావాల్సిన అన్ని రాయితీలను పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన అందేవిధంగా చూస్తామని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో రూరల్ ఎస్సై రఫీ, పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు

**తల్లాడ:** మండలంలోని నారాయణపురం గ్రామంలో సోమవారం టీపీసీసీ అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యాదవ్ సంఘం యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంపీల సంఘం అధ్యక్షులు రాచబండి లక్ష్మన్‌రావు, చల్లా ఆదినారాయణ, నరసింహారావు, రంగయ్య, వంశీ యాదవ్, గోపాల్‌రావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

# నిర్మించారు.. వదిలేశారు!

**నిరుపయోగంగా రైతు శిక్షణ కేంద్రం**
- రూ.75 లక్షలతో నిర్మించిన భవనం
- ప్రారంభానికి నోచుకోని వైనం..
- పట్టించుకోని అధికారులు


నిరుపయోగంగా రైతు శిక్షణ కేంద్రం


వైరాలో నిరుపయోగంగా ఉన్న ల్యాబ్

**వైరా:** లక్షణంగా లక్షలు వెచ్చించారు. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వదిలేశారని అనటంలో అతిశయోక్తి లేదు. నియోజకవర్గ కేంద్రంలో గత ఐదేళ్ల క్రితం రైతుల సౌకర్యార్థం నిర్మించిన శిక్షణ కేంద్రం నిరుపయోగంగా తయారైంది. స్థానిక పశువైద్యశాల ప్రాంగణంలో రూ.75లక్షల అంచానా వ్యయంతో సమావేశ, శిక్షణ మందిరాలు నిర్మించారు. అంతే కాకుండా మరో 13 లక్షలు వెచ్చించి ల్యాబ్ నిర్మాణాన్ని కూడా చేపట్టారు. కానీ రెండు భవనాలు మాత్రం నిరుపయోగం కావటంతో శిథిలావస్థలో చేరుతున్నాయి.

**నిర్మించి ఐదేళ్లు..**

పదేళ్ల క్రితం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన నియోజకవర్గ స్థాయి రైతు శిక్షణా కేంద్రం నియోజకవర్గంలోని వైరా, కొణిజర్ల, ఏన్కూరు, జూలూరుపాడు, కారేపల్లి మండలాల రైతులకు సాగు లో మెళుకువలు, వానాకాలం, యాసంగి సీజన్‌లలో ప్రధాన పంటలైన వరి, పత్తి, మొక్కజొన్నతో పాటుగా మిర్చి చెరకు పంటల్లో వచ్చే చీడపీడలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, పశువులకు సంబంధించిన హైబ్రీడ్ రకాల ఎంపికలో, పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందకు ఇక్కడి భవనాన్ని నిర్మించారు. కానీ ఇప్పటి వరకు వాటి ఊసే ఎత్తకపోగా ప్రస్తుతం క్లస్టర్ల వారిగా రైతు శిక్షణ కేంద్రాల్లోనే రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఉన్న రైతు శిక్షణ కేంద్రాన్ని మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. అంతే కాకుండా ఇక్కడి కేంద్రం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా తయారైంది.

**పట్టించుకోని అధికారులు..**

రెండేళ్ల క్రితం ఇక్కడి శిక్షణ కేంద్రంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి నెల రోజుల క్రితం వరకు కూడా బ్యాలెట్ పత్రాలను ఇక్కడే భద్రపరిచారు. కానీ ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో రైతు శిక్షణ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకువచ్చిన దాఖలాలు లేవు. అధికారులు కూడా కనీసం ఇక్కడి కేంద్రాన్ని ఇతర అవసరాలకు కూడా వినియోగించడం లేదు. నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ శాఖకు సంబంధించిన ఏడీఏ కార్యాలయం సరిపోకపోవడంతో నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని ఏఈఓలతో సమావేశం నిర్వహించాలన్నా ఇతర కార్యక్రమాలు జరుపుకోవాలన్నా వ్యవసాయశాఖ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఉన్న ఓ గదిని తాత్కాలికంగా వినియోగించుకుంటున్నారు. ఇక్కడ నిరుపయోగంగా ఉన్న భవన సముదాయాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఏడీఏ కార్యాలయానికి ఇస్తే సౌకర్యవంతంగా ఉంటుందని ఆ శాఖ అధికారులు అంటున్నారు.

**ప్రారంభానికి నోచుకోని భవనం..**

ఇప్పటి వరకు భవనాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయలేదంటే అధికారుల నిర్లక్ష్యం ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. పశువైద్యశాల ప్రాంగణంలో నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరే పరిస్థితి నెలకొంది. గత ఐదేళ్ల క్రితం కొత్త జిల్లాల ప్రకటన సమయంలో వైరాలో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు వెళ్లాయి. ఆ క్రమంలో ఇక్కడి రైతు శిక్షణ కేంద్రాన్నికూడా జిల్లా స్థాయి అధికారులు పరిశీలించడం కూడా జరిగింది.

## లహరి స్లీపర్ బస్సులు ప్రారంభం



బస్సులను ప్రారంభిస్తున్న తహసీల్దార్ యోగీశ్వరరావు, డీఎం రాజ్యలక్ష్మి

**సత్తుపల్లిటౌన్:** సత్తుపల్లి ఆర్టీసీ డిపోకు మంజూరైన రెండు లహరి నాన్‌ఏసీ స్లీపర్ బస్సులను తహసీల్దార్ కె.యోగీశ్వరరావు సోమవారం సాయంత్రం డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు ప్రయాణీకులు ఈ బస్సులను ఆదరించాలని సత్తుపల్లి టూ బీహెచ్‌ఈఎల్‌కు ఈ బస్సును అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ నరేష్, అసిస్టెంట్ మేనేజర్ విజశ్రీ, ఎంఎఫ్ సిలివేరు సాహితీ, సూపర్‌వైజర్లు బాలస్వామి, సుబ్బారావు, తిరుపయ్య, వెంకటయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి


వైరా: ద్విచక్రవాహనాలతో ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

**వైరా:** కార్మిక హక్కుల పరిరక్షణకు ఈ నెల 16వ తేదీ నిర్వహించే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ద్విచక్రవాహనాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తుల గిట్టుబాటు ధరలు చట్టబద్ధత కల్పించాలని ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా పెట్టిన కేసులను ఎత్తివేయడంతో పాటు చనిపోయిన 750 మంది రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అఖిల పక్ష నాయకులు బొంతు రాంబాబు, కంకణాల అర్జున్‌రావు, కిలారు సురేందర్, యమాల గోపాలరావు, తోట నాగేశ్వరరావు, అనుమోలు రామారావు, షేక్. జమాల్, బాజోజు రమణ, తూము సుధాకర్, పాపగంటి రాంబాబు తదితరులున్నారు.

**కొణిజర్ల:** మండలంలోని లక్ష్మీపురంలో చింతపల్లిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం మండల విస్తృతస్థాయి సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం పాల్గొనగా.. తనికెళ్ల సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భాగం హేమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీ అధికారంలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడు, రైతుపై ఉందన్నారు. నాయకులు తాళ్లపల్లి కృష్ణ, చెరుకుమల్లి కుటుంబరావు, కొప్పుల కృష్ణయ్య, కట్టా రాంబాబు, తాళ్లపల్లి విజయ, తాతా పద్మ, హరిచంద్, నంద్యానాయక్, మహబూబ్‌అలీ, అజయ్‌కుమార్, సైదా, రామయ్య, నాగేశ్వరరావు, యర్రా బాబు, పీవీరావు, గోపాలరావు, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

**సత్తుపల్లిటౌన్:** వామపక్షాల ఆధ్వర్యాన చేపట్టిన భారత్‌బంద్‌ను విజయంతం చేయాలని ప్రజాపంథా, సీపీఐ నాయకులు గంటా శ్రీనివాసరావు, దండు ఆదినారాయణ పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక నీలం రామచంద్రయ్య భవనం నుంచి తహసీల్ వరకు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మోరంపూడి పాండు, శరత్, రాజు, నాగిరెడ్డి, ప్రసాద్, కృష్ణ, జాజిరి శ్రీను, రాజబాబు, సర్వేశ్వరరావు, యోబు, రామకృష్ణ పాల్గొన్నారు.


కొణిజర్ల: మాట్లాడుతున్న భాగం హేమంతరావు


సత్తుపల్లిలో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులు


కల్లూరురూరల్: హెచ్‌ఎంకు సమ్మె నోటీస్ అందజేస్తున్న కార్మికులు

**కల్లూరు/కల్లూరురూరల్:** గ్రామాలలో గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తున్నారు. భారత్ బంద్‌పై మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు సమ్మె నోటీస్, కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో సత్యవతి, విజయలక్ష్మి, మాలతి, చిట్టెమ్మ, మారెమ్మ, పద్మ, రామ్‌కుమారి, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### పోలీసులకు ఫిర్యాదు

**ముదిగొండ:** ముదిగొండలోని సువర్ణాపురం రెవెన్యూలో 308,309,310 సర్వే నంబర్లలో ఇటీవల దేవాదాయశాఖ సిబ్బంది బోర్డులు అమర్చారు. ఆ సర్వే నంబర్‌లోని 308,309లో గుర్తు తెలియని వ్యక్తులు బోర్డులు తొలగించారని, సోమవారం ముదిగొండ పోలీస్‌స్టేషన్‌లో ఈఓ నారాయణాచార్యులు ఫిర్యాదు అందజేశారు. 33ఎకరాల 26 కుంటల దేవాదాయ శాఖ భూముల్లో బోర్డులు తొలగించిన వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

### కేసు నమోదు

**కల్లూరు:** కల్లూరు పట్టణంలోని తిరువూరు క్రాస్‌రోడ్ వద్ద సోమవారం ఆరు ఆవులను అక్రమంగా అన్నపురెడ్డిపల్లి నుంచి హైదరాబాద్ తరలిస్తుండగా పోలీసులు వాహన తనిఖీలో పట్టుకున్నారు. అన్నపురెడ్డి మండలం అబ్బుగూడెం గ్రామానికి చెందిన ఆవుల కృష్ణయ్య, జోగు చెన్నారావులు పశువులను అన్నపురెడ్డిపల్లిలో కొనుగోలు చేసి హైదరాబాద్ అక్రమంగా తరలిస్తున్నారు. ఈ మేరకు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షాకీర్ పేర్కొన్నారు.

### బీటెక్ పరీక్షా ఫలితాల్లో మిస్ట్ విద్యార్థుల ప్రతిభ

**సత్తుపల్లిరూరల్:** బీటెక్ 4వ సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో సత్తుపల్లి మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ హరికృష్ణ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, డీన్ జాకిర్ హుస్సేన్, అధ్యాపకులు అభినందించారు.


## వితరణల వెల్లువ..

**బాలికల కళాశాలకు రూ.50వేలు..**


మాట్లాడుతున్న గాదె నర్సింహారెడ్డి

**సత్తుపల్లి:** సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు ఇన్వర్టర్ నిమిత్తం రూ.50వేలు దాతల సహకారంతో నవచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు సోమవారం ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గాదె నర్సింహారారెడ్డి, టి.కిరణ్, ఎల్.శ్రీనివాసరెడ్డి, రజియా సుల్తాన, సత్యనారాయణ, కృష్ణవేణి, కల్పన, సత్యనారాయణ పాల్గొన్నారు.

**నిరుపేద మహిళకు కుట్టు మిషన్..**


మహిళకు కుట్టు మిషన్ అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

**వైరా:** లయన్స్‌క్లబ్ వైరా వారు సోమవారం పలువురికి వితరణ అందజేశారు. డీఎస్ సొసైటీ వారి సహకారంతో ద్వారకానగర్‌కు చెందిన నిరుపేద మహిళ భవానికి కుట్టు మిషన్ చిత్తలూరి శ్రీనివాసరావు, డాక్టర్ సుధ దంపతుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో 28 మంది చిన్నారులకు ఒక్కొక్కరికీ రూ.5 వేలు చొప్పున రూ.1,40,000 చెక్కులను తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారులకు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ పెద్దలు మాట్లాడుతూ.. చిన్నారులు బాగా చదివి రాణించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్‌రావు, చౌడవరపు కవిత, బద్రీనారాయణ, రాము, హరి, సురేష్‌కుమార్, భాస్కర్, హెచ్‌ఎం రాయల శ్రీనివాసరావు, దొడ్డా వరప్రసాద్, హెచ్‌ఎం స్వప్న, సరస్వతి, సైదులు, లక్ష్మి, ఐఈడీటీచర్ రవి, అజిత, రాము భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాలకు రూ.15వేలు..**


రూ.15వేలు అందజేస్తున్న రాఘవరెడ్డి

**సత్తుపల్లిరూరల్:** మండలంలోని రేజర్ల హైస్కూల్‌లోని పదో తరగతి విద్యార్థుల అల్పాహారం కోసం ఆ గ్రామానికి చెందిన కొప్పుల రాఘవరెడ్డి సోమవారం రూ.15వేలు వితరణగా అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


**మృతుని కుటుంబానికి వీవీసీ ట్రస్ట్..**


మధుసూదన్ కుటుంబానికి సాయమందిస్తున్న వీవీసీ ట్రస్ట్ ప్రతినిధులు

**చింతకాని:** ఇటీవల ప్రమాదవశాత్తు చింతకాని గ్రామానికి చెందిన మోతవరపు మధుసూదన్ మృతి చెందగా.. వారి కుటుంబానికి వీవీసీ ట్రస్ట్ చైర్మన్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ ట్రస్ట్ ప్రతినిధులచే సోమవారం ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మధుసూదన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీవీసీ ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సెస్సీ విద్యార్థులకు అల్పాహారం..**

**కారేపల్లి:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సెస్సీ విద్యార్థులకు పర్సా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావుల చేతుల మీదుగా అల్పాహారాన్ని సోమవారం అందించారు. ఈ సందర్భంగా కారేపల్లి హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఎస్‌ఎంసీ చైర్మన్ చింతల కృష్ణ, ప్రముఖ న్యాయవాది నసీర్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తున్న పట్టాభిరామారావు, ఎస్సై రామారావు

# అందరు భాగస్వాములు కండి


ఎర్రుపాలెం: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్, తదితరులు

**సత్తుపల్లి/ఎర్రుపాలెం:** కృష్ణా నదీజలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న ఛలో నల్గొండ సభను విజయవంతం చేయాలని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. సోమవారం సత్తుపల్లిలోని స్థానిక క్యాంప్ కార్యాలయంలో సండ్ర ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. అదే విధంగా ఎర్రుపాలెం మండల కేంద్రలంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ పాల్గొని పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై రావాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరిగే బహిరంగ సభకు ప్రజలందరూ భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పట్టణ, మండల అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, ఎస్‌కె రఫీ, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, కొత్తూరు ఉమామహేశ్వరరావు, తుంబూరు దామోదర్‌రెడ్డి, గోగులమూడి బాలాజీరెడ్డి, మల్లూరు అంకమరాజు, కాలినేని వెంకటేశ్వరరావు, మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, జెడ్పీటీసీ శీలం కవిత, మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ షేక్ మస్తాన్‌వలీ, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి మదన్‌రెడ్డి, నాయకులు సాంబశివరావు, పుల్లారెడ్డి, రవి, తిరుపతిరావు, శ్రీనివాసరెడ్డి, నరేంద్రరెడ్డి పాల్గొన్నారు.


సత్తుపల్లి: మాట్లాడుతున్న సండ్ర వెంకటవీరయ్య

## ఘనంగా లూర్ధుమాతా చర్చి మహోత్సవం

**తల్లాడ:** మండలంలోని నారాయణపురం గ్రామంలో లూర్ధుమాతా చర్చి మహోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ మహోత్సవ వేడుకల్లో ప్రొవిన్సియల్ సుపీరియర్ ఫాదర్ అమృత్ రాజ్, ఓసీడీ ఫాదర్ జోసఫ్ అజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యబలిపూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. 38మంది మత గురువులచే ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. అనంతరం చర్చి వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా లూర్ధుమాతా స్వరూపంతో ఉన్న విగ్రహాన్ని, నారాయణపురం, తల్లాడ పరిసర పుర వీదుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ మరియన్న మనోజ్, ఫ్రాంచీష్ భక్తులు పాల్గొన్నారు.


ప్రార్థనలో పాల్గొన్న సుపీరియర్ అమృత్‌రాజ్, ఫాదర్లు

### సీపీఎం నుంచి బహిష్కరణ


మాట్లాడుతున్న నాగేశ్వరరావు

**ముదిగొండ:** పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ముదిగొండ గ్రామానికి చెందిన మర్లపాటి వెంకటేశ్వరరావు, మర్లపాటి కోటేశ్వరరావులను సీపీఎం పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు శాఖ కార్యదర్శి ఇరుకు నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ క్రమశిక్షణలను ఉల్లంగిస్తూ ఉన్న వారి ఇరువుపై పలు మార్లు చర్యలు చేపట్టిన పద్ధతి మార్చుకోకపోవడంతో పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు. ముదిగొండలో జరిగిన మండల కమిటీ సమావేశంలో తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్ ఎంపీపీ దామోదర్, శాఖ సభ్యులు వెంకయ్య, పద్మావతి, లింగయ్య, సతీష్, ధర్మయ్య, వెంకయ్య, ఉపేందర్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### రిటైర్డ్ హెచ్‌ఎం పార్థసారధిరాజు మృతి

**సత్తుపల్లి:** విద్యావేత్త, రిటైర్డ్ హెచ్‌ఎం ప్రత్తిగుడుపు పార్థసారధిరాజు(87) అనారోగ్యంతో ఆదివారం చెన్నైలో మృతి చెందారు. ఈయనకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఉపాధ్యాయుడిగా వేంసూరు, సత్తుపల్లి, దమ్మపేట మండలాల్లోని అనేక పాఠశాలలో పని చేశారు. హెచ్‌ఎంగా సదాశివునిపేట హైస్కూల్‌లో పని చేసి ఉద్యోగ విరమణ పొందారు. బహుముఖ ప్రజ్ఞావంతునిగా పేరు పొందారు. ఈయన మృతిపట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం బాధ్యులు కేశవరెడ్డి, బద్రుద్దీన్, చెంచిరెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, బాబు, వెంకటరత్నం, మధుసూదన్‌రాజు, సాంబశివరెడ్డి, కృష్ణయ్య, ప్రకాశరావు సంతాపం తెలిపారు.

### ఎలక్ట్రీషియన్ వైర్‌మెన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సత్తుపల్లిరూరల్:** సత్తుపల్లి ఎలక్ట్రీషియన్ వైర్‌మెన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జడల అంజన్న ఆధ్వర్యాన సోమవారం కాకర్లపల్లి రోడ్‌లోని ఎంసీఆర్ కాంప్లెక్స్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొనా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా ఎస్‌కె జాని, కార్యదర్శిగా కారంపూడి మురళీ, జాయింట్ సెక్రటరీగా కందుకూరి రమేష్, కోశాధికారిగా ముత్తంశెట్టి శివ, గౌరవ సలహాదారులుగా జక్కంపూడి శ్రీనివాసరావు, శీలం వెంకటనారాయణ, కేఎస్ఎస్ నాగరాజులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పి.కేశవరావు, వి.రాజు, ఎస్.కృష్ణారెడ్డి, కె.సుధాకర్, ఎస్‌కె జాని, జె.విజయభాస్కర్, కె.మురళీ మోహన్ పాల్గొన్నారు.

